మురిసిన మువ్వన్నెల జెండా

జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోను గురువారం 78వ స్వాతంత్ర్య సంబురాలు అంబరాన్నంటాయి. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా పార్టీల ఆఫీసులు, నాయకుల క్యాంపు కార్యాలయాల వద్ద ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. నాయకులు, అధికారులు పాల్గొని జాతీయ పతాకాలను ఎగురవేసి, వందనం సమర్పించారు. స్వాతంత్ర్యం ఎందరో వీరులు త్యాగం ఫలం అని, వారి ఆశయాలను కొనసాగించాలని ప్రజలకు సూచించారు. ప్రజలందరికీ స్వాతంత్ర్య శుభాకాంక్షలు తెలియజేశారు. సిద్దిపేట పోలీసు కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో అదనపు డీసీపీ మల్లారెడ్డి, పెద్దకోడూరు శివారు సీఏఆర్ హెడ్ క్వార్టర్‌లో అదనపు డీసీపీ రామచంద్రరావు, కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమా దేవి, లాల్ కమాన్‌పై మున్సిపల్ చైర్‌పర్సన్ కడవెర్గు మంజుల జాతీయ జెండాలను ఆవిష్కరించారు.


సిద్దిపేటజోన్: గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్ మంజుల, ఇన్‌చార్జి కమిషనర్ ప్రేరణ, కౌన్సిలర్లు


దుబ్బాకలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, వనితారెడ్డి


హుస్నాబాద్: జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


గజ్వేల్/గజ్వేల్‌రూరల్: జాతీయ పతాకానికి వందనం చేస్తున్న జడ్జి ప్రియాంక


హుస్నాబాద్‌రూరల్: జెండా ఆవిష్కరిస్తున్న జేడీ జగత్‌కుమార్


సిద్దిపేటకమాన్: జాతీయ జెండాకు వందనం చేస్తున్న అదనపు డీసీపీ మల్లారెడ్డి


దుబ్బాకటౌన్: జెండా ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి తరణి తదితరులు


వర్గల్(గజ్వేల్): మహాత్ముడి విగ్రహావిష్కరణలో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి


సిద్దిపేటకమాన్: లాల్ కమాన్‌పై జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్


గజ్వేల్‌రూరల్: పప్పు దినుసులతో జాతీయ జెండాను రూపొందించిన రామకోటి రామరాజు


కొండపాక(గజ్వేల్): నమూనా ఆయుధాలతో విద్యార్థుల పెరేడ్


సిద్దిపేటరూరల్: రాఘవాపూర్‌లో నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు


ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): బీజేపీ జిల్లా కార్యాలయంలో...

స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి


జాతీయ జెండాకు వందనం చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

● మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్: ఎందరో అమరులైన తర్వాత స్వాతంత్ర్యం సాధించుకున్నామని, వాళ్ల ఆకాంక్షలకు అనుగుణంగా దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి, నెహ్రూ, గాంధీ చౌరస్తాలలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ప్రజలు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేళ్ల రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకోడానికి ప్రజలంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర, దేశ ప్రగతికి ప్రజలంతా కృషిచేసేందుకు ప్రతిజ్ఞ చేయాలని కోరారు. స్వాతంత్ర్య ఫలాలు క్షేత్రస్థాయిలో అందరికీ అందాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, టీ పీసీసీ సభ్యుడు కేడం లింగమూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, ఏసీపీ సతీశ్, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


సిద్దిపేటఅర్బన్: సీపీఐ జిల్లా కార్యాలయం వద్ద..


ములుగు(గజ్వేల్): ఉద్యాన యునివర్శిటీలో అధికారులు, విద్యార్థులు

క్లుప్తంగా

మాజీ ఎమ్మెల్యేకు గిరిజనుల సన్మానం


సతీశ్‌కుమార్‌ను సన్మానిస్తున్న జెడ్పీటీసీ మంగ, మాజీ ఎంపీపీ లక్ష్మి తదితరులు

అక్కన్నపేట(హుస్నాబాద్): గిరిజన తండాలను గుర్తించి నూతన పంచాయతీలుగా ఏర్పాటుకు ఎంతో కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌ను గురువారం మాజీ ఎంపీపీ మాలోతు లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు భూక్య మంగ ఆధ్వర్యంలో పలువురు గిరిజన నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మండలంలోని చౌడుతండాను కెప్టెన్‌తండాగా, చౌటకుంటతండా, శ్రీరాంతండా, హాతీరాంఅంబనాయక్‌తండా, దాస్‌తండా, సేవాలాల్ మహారాజ్‌తండాలను జీపీలుగా ఏర్పాటుకు ప్రతిపాదించగా ప్రస్తుతం గెజిట్ విడదల కావడం సంతోషకరంగా ఉందంటూ హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు భీలు నాయక్, నాయకులు సంపత్‌కుమార్, శ్రీనివాస్, లక్ష్మణ్, విజయ్‌నాయక్, రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి బహూకరణ


విద్యార్థులతో దాతలు, ఉపాధ్యాయులు

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని తంగళ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హైదరాబాద్ మనోజ్ టిబ్రీవాలా ఫౌండేషన్ సౌజన్యంతో సంస్థ ప్రతినిధి పుప్పాల గోపాలకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం రూ.లక్ష విలువచేసే డ్యూయల్ డెస్కులు, రూ.25వేల విలువచేసే క్రీడా సామగ్రిని అందజేశారు. అదేవిధంగా పాము మాధవి స్మారకట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభ కనబర్చిన 14మంది విద్యార్థులకు రూ.13వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థి సాయం

సిద్దిపేటఅర్బన్: తాను చదువుకున్న పాఠశాలలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు, విద్యార్థులను ప్రోత్సహించేందుకు తన వంతుగా యేటా లక్ష రూపాయలను ఇచ్చేందుకు పూర్వ విద్యార్థి ఎన్సాన్‌పల్లికి చెందిన జెట్టి మల్లేశం ముందుకు వచ్చారు. గురువారం ఆయన తడ్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని ఈ విషయాన్ని ప్రకటించారు. 1995–96లో పదో తరగతి పూర్తి చేసిన ఆయన ప్రస్తుతం హైదరాబాద్‌లో చార్టెడ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్నారు. ఆయనను హెచ్‌ఎం కనకయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మాధవి, సరోజ, అరుణ, సువర్ణలత, వెంకటలక్ష్మి, పద్మ, బాలప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, నరేశ్ తదితరులు అభినందించారు.


మల్లేశంను అభినందిస్తున్న హెచ్‌ఎం తదితరులు

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం


మాట్లాడుతున్న సీపీఐ దయానంద్‌రెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్): ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని సీపీఐ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యుడు బట్టు దయానంద్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిగుల్ గ్రామంలో గురువారం నిర్వహించిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతామన్నారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కృష్ణ, నాయకులు రాజేశం, రామచంద్రం, లింగం, ఎల్లారెడ్డి, భిక్షపతి, మల్లారెడ్డి, పెంటయ్య, సత్తయ్య, కుమార్, సత్యనారాయణ, లక్ష్మణ్, కృష్ణమూర్తి, బాల్‌రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

వైభవంగా బాలాజీ బ్రహ్మోత్సవాలు

దుబ్బాక: బాలాజీ ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితతోపాటు భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

ప్రశంసాపత్రం అందజేత


మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న షీ టీమ్ కానిస్టేబుల్ మమత

గుండెపోటుతో యువకుడు మృతి


నాగరాజు(ఫైల్)

మిరుదొడ్డి(దుబ్బాక): గుండెపోటుతో యువకుడు మృతి చెందిన ఘటన మిరుదొడ్డిలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బోయిని నాగరాజు(28) తనకున్న రెండు ఎకరాల్లో వ్యవసాయం చేసుకుంటూనే అప్పుడప్పుడు కూలిపనులు చేసుకుంటూ భార్య నవ్య, ఒక కూతురు శివానిని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం కాసులాబాద్ రోడ్డులో ఉన్న ఓ కోళ్ల ఫారంలో కూలిపనులకు వెళ్లాడు. ఆ క్రమంలో ఛాతీలో నొప్పి వస్తుందంటూ ఒక్క సారిగా కుప్పకూలి పోయాడు. తోటికూలీలు సపర్యలు చేస్తుండగానే నాగరాజు మృతిచెందాడు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు

కొండపాక(గజ్వేల్): ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా పాడైన మట్టిరోడ్డును కాంగ్రెస్ పార్టీ నాయకుడు రెడ్డమైన రవీందర్ తన సొంత నిధులతో మరమ్మతులు చేయించారు. కుకునూరుపల్లి మండలంలోని బొబ్బాయిపల్లికి వెళ్ళే మట్టిరోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనులను ప్రారంభించింది. కానీ నిధులు లేకపోవడంతో కాంట్రాక్టరు పనులను పట్టించుకోలేదు. అదే సమయంలో ఎన్నికల కోడ్ రావడం, తర్వాత ప్రభుత్వం మారడంతో కాంట్రాక్టరు కన్నెత్తి చూడలేదని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షానికి మట్టి రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో నీరు నిలిచి ప్రయాణానికి ఆటంకంగా మారింది. ఈ విషయాన్ని రవీందర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన మొరంపోసి ప్రయాణానికి అనుకూలంగా మార్చారని గ్రామస్తులు తెలిపారు.


మరమ్మతులు చేయిస్తున్న నాయకులు

‘శ్రేయోభిలాషి’ సేవలు


క్రికెట్ కిట్‌ను అందజేస్తున్న ఎస్‌ఐ తదితరులు

ములుగు(గజ్వేల్): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రేయోభిలాషి సేవాట్రస్ట్ సంస్థ చైర్మన్ విష్ణుజగతి ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ములుగు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టైలు, బెల్టులు, జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రికెట్ కిట్, లక్ష్మక్కపల్లి అంగన్‌వాడీ స్వీపర్‌కు 6నెలలకు గాను నెలకు రూ.2వేల జీతం చొప్పున రూ.12వేల నగదు ములుగు ఎస్‌ఐ విజయ్‌కుమార్ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో అంతర్జాతీయంగా 70గోల్డ్ మెడల్స్ సాధించిన స్కేటింగ్, ఐస్ స్కేటింగ్ క్రీడాకారిణి వేద దుండిగల్ల శ్రేయోభిలాషి సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పీడీఎస్‌యూ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు శుక్రవారం నుంచి ఆదివారం వరకు జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాబుజగ్జీవన్‌రామ్ భవన్‌లో నిర్వహించనున్న ఈ తరగతుల్లో రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల నుంచి విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఆర్యవైశ్యులు రాజకీయాల్లో రాణించాలి

● ఎంపీ రఘునందన్‌రావు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఆర్యవైశ్యులు రాజకీయాల్లో రాణించాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో గురువారం నిర్వహించిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైశ్యులు రానున్న ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. మెదక్ పార్లమెంట్ స్థానాన్ని వైశ్యులకు కేటాయిస్తే వారి గెలుపునకు తాను కృషిచేస్తానని హామీ ఇచ్చారు. వైశ్య ఫెడరేషన్‌కు రూ.100కోట్లు ఇవ్వాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ కోరారు. కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ


విద్యార్థులకు ప్లేట్లు అందజేస్తున్న రమేశ్‌రెడ్డి

దుబ్బాకరూరల్: స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మండలంలోని అప్పనపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చిలుకోటి రమేశ్‌రెడ్డి ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బాల్‌రెడ్డి, గ్రామస్తులు పోచాద్రియాదవ్, చిర్ర తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ క్షేత్రంలో అక్షరాభ్యాసాలు

వర్గల్(గజ్వేల్): స్వాతంత్ర్య దినోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకొని వర్గల్ శ్రీవిద్యాసరస్వతీ క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. గురువారం వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అమ్మవారి సన్నిధిలో తమ చిన్నారులకు అక్షరాభ్యాసాలు జరిపించారు. అనంతరం అమ్మవారిని, ఉప ఆలయాల్లో దేవతామూర్తులను దర్శించుకున్నారు. క్షేత్రంలో దాదాపు 400 అక్షరాభ్యాసాలు జరిగాయని ఆలయ మేనేజర్ రఘుపవన్‌రావు పేర్కొన్నారు.


వర్గల్ క్షేత్రంలో చిన్నారుల అక్షరాభ్యాసాల సందడి

విద్యార్థులకు బహుమతులు


విద్యార్థులతో ప్రిన్సిపాల్ కృష్ణమాచారి

సిద్దిపేట: జిల్లా కేంద్రంలోని సెలెస్టియల్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో గురువారం పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు దేశభక్తిని చాటేలా ప్రదర్శించిన వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు డైరెక్టర్లు వై.హన్మంతరెడ్డి, బి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఏఆర్‌ఆర్ కృష్ణమాచారి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.